1st Year Happy Work Anniversary.

షణ్ముఖ

RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక

Good for Health — Best for Readers — THE POWER OF PEN RK

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 28 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 28 Februry 2025 PAGES : 8 PRICE : 5/-


# ఉగాదికి పీ4 విధానం




**అట్టడుగు ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటు**

**ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి**

**ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు.. అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి**

అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తు న్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభు త్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనం గా ఈ కార్యక్రమం ద్వారా అట్ట డుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి 'పీ4, ఫ్యామిలీ ఎంపవర్‌మెంట్ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్' పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు గురువారం ఉండ వల్లి నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు. సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమ్కెన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని - మిగతా3లో




## మైతీలు వెనక్కి తగ్గారా ?

- మణిపూర్ గవర్నర్‌కు ఆయుధాలు అప్పగింత !
- మణిపూర్‌లో కొన్నాళ్లుగా రెండు తెగల మధ్య ఘర్షణ చోటుచేసుకుంటున్న విషయం తెలిసిందే
- రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో 104 తుపాకులను, మందుగుండు సామాగ్రిని ప్రభుత్వానికి సరెండర్ చేసినట్లు తెలుస్తోంది.
- గవర్నర్ భల్లాకు అరంబై తెంగోల్ ఓ మెమోరండంను సమర్పించింది
- మెజారిటీ మైతీ వర్గానికి ఎస్టీ స్టాటస్ ఇవ్వాలని ఆ లేఖలో డిమాండ్




## పిల్లులకీ బర్డ్ ఫ్లూ.. నెక్స్ట్ మనుషులకేనా?

- పిల్లులలో ఏవియన్ ఇన్‌ఫ్లుఎంజా వైరస్ తొలి కేసు
- తాజాగా పిల్లికి బర్డ్ ఫ్లూ సోకిన కేసు మధ్యప్రదేశ్‌లోని చింద్వారా జిల్లాలో వెలుగు చూసింది
- పిల్లులకు సోకిన ఈ వైరస్.. మనుషులకు కూడా సోకుతుందేమోనని ఆందోళనలు

# ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్



- 49 టాప్ కంపెనీలు.. 10,000 ఉద్యోగాలు
- విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కెరీర్ ఫెయిర్
- నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహణ
- 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
- కెరీర్ ఫెయిర్ పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేశ్

**ఇంటర్నెట్ డెస్క్:**

విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5, 6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్‌లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. 2024, 2025లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువకులు రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, - మిగతా3లో



## ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

**వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి**

**పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు.**

**పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది**

**మేం అందరం మీకు తోడుగా ఉంటాం**

**పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం**

**గుంటూరు**

పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్ట్‌ను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఖండించారు. పోసాని భార్య కుసుమలతను ఫోన్‌లో పరామర్శించిన ఆయన.. పార్టీ అండగా ఉంటుందని ధైర్యం చెప్పారు. "ప్రజలు, దేవుడు అంతా చూస్తున్నారు. పోసాని కృష్ణమురళికి వైఎస్సార్‌సీపీ అండగా ఉంటుంది. మేం అందరం మీకు తోడుగా ఉంటాం. పార్టీ తరఫున న్యాయ సహాయం అందిస్తాం. సీనియర్ న్యాయవాదులకు ఆ బాధ్యతలు అప్పగించాం. పొన్నవోలు సహా అందరినీ రాజంపేటకు పంపించాం. నాయకులందరినీ కోర్టు వద్దకు పంపించాం. ఈ కష్టకాలంలో మీరు ధైర్యంగా ఉండండి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నిరంకుశ - మిగతా3లో

## ఏర్పాట్ల విషయంలో లోపాలుంటే క్షమించాలి

**ముగిసిన మహా కుంభమేళా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ట్వీట్**

**పూజల్లో లోపం ఉంటే క్షమించాలని గంగామాతను ప్రార్థించిన మోదీ**

**భారతీయుల ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచిందన్న ప్రధాని**

**యూపీ ప్రభుత్వం, ప్రజలు ఆధ్యాత్మిక వేడుకను విజయవంతం చేశారు**







## పాకిస్థాన్‌కు అంత సీన్ లేదు

- ఐరాసా భేటీలో తేల్చిచెప్పిన భారత్
- కశ్మీర్‌లో ప్రజాస్వామ్యం అణచివేతకు గురవుతోందని పాక్ ప్రతినిధి వ్యాఖ్య
- ప్రజాస్వామ్యం విషయంలో ఇతరులకు చెప్పే స్థాయి పాక్ కు లేదన్న భారత రాయబారి
- ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పిస్తూ ఉపన్యాసాలు ఇస్తోందని పాక్‌పై ఫైర్

## అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

- అక్రమ నిర్మాణాలు, బ్యాంకు రుణాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ
- ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ
- నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి
- అధికారులు ఎప్పటికప్పుడు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలని ఆదేశాలు




**అమరావతి**

అనధికార, అక్రమ నిర్మాణాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్ కుమార్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని రాష్ట్రాలకు ఇటీవల సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాలతో తాజా మార్గదర్శకాలు జారీ అయ్యాయి. పురపాలక శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం, ఆక్యుపేషన్ సర్టిఫికెట్‌పై భవన యజమానుల వద్ద అండర్ టేకింగ్ తీసుకోవాలి. ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఉంటేనే భవనాల్లోకి - మిగతా3లో

# ఉగాదికి పీ4 విధానం

-మొదటిపేజీ తరువాయి

పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి. ఈ విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్‌డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్‌హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూయజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

హౌస్ హోల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2కి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హోల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పి4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు



అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ది దారుల్లో ఎటువంటి మార్పులు చేయరు. ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను 'సమృద్ధి బంధనమ్' కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా సీనియర్ అధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# బాబు, పవన్‌తో పోటీ పడుతున్న లోకేష్?

కాకి లెక్కలు చెప్పడంలో తండ్రిని మించిపోవాలని ఆంధ్రప్రదేశ్ షాడో సీఎం, విద్యాశాఖ మంత్రి లోకేష్ తహతహలాడుతున్నట్లు అనిపిస్తోంది. సర్వ మంత్రిత్వ శాఖలపై పెత్తనం చెలాయిస్తున్న ఈయన ఇటీవలే 'ఎక్స్' వేదికగా చేసిన ట్వీట్ ఈ అనుమానాలను బలపరుస్తోంది. ఏమిటా ట్వీట్ అంటే.. 'వైఎస్ జగన్ చేసిన అప్పులపై కట్టాల్సిన వడ్డీనే రూ. 24,944 కోట్లు' అని!. దీంతో, అవకాశం దొరికిందనుకుందేమో.. 'ఈనాడు' మరింత రెచ్చిపోయింది. తప్పుడు కథనాల వండి వార్చేసింది. నిజానిజాలను నిర్ధారించుకుని మరీ వార్తలు రాయాలన్న ప్రాథమిక జర్నలిజమ్ సూత్రాన్ని గాలికి వదిగేసింది. యాభై ఏళ్లపాటు మనుగడలో ఉన్న ఈనాడు ఈ స్థాయికి దిగజారుతుందని ఎవరు ఊహిస్తారు చెప్పండి?.



లోకేష్ ట్వీట్‌కు సంబంధించిన కథనానికి ఈనాడు పెట్టిన శీర్షిక చదివితే జగన్ హయాంలో తెచ్చిన అప్పులకే రూ.24,944 కోట్ల వడ్డీ కట్టాలనేమో కదా! అయితే వాస్తవం ఇది కాదు. 1953 నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన అప్పులకు సంబంధించిన వడ్డీ ఇది. అంత మొత్తాన్నీ వైఎస్ జగన్ ఖాతాలోకి వేసి ప్రజలను తప్పుదారి పట్టించాలన్నది ఈనాడు కుత్సిత వ్యూహం!. లోకేష్ తన ట్వీట్‌లో 2019 వరకు ఉన్న అప్పులపై వడ్డీని, జగన్ హయాంలో తెచ్చిన అప్పులపై వడ్డీని పోల్చుతూ కొంత మిస్ లీడ్ చేసే యత్నం చేస్తే.. ఈనాడు మీడియా అబద్ధపు హెడ్డింగ్ పెట్టి మొదటి లైన్‌లో ఇలా రాసింది. 'వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జగన్ చేసిన అప్పులపై కడుతున్న వడ్డీ రూ.24,944 కోట్లకు చేరుకుందని మంత్రి లోకేష్ తెలిపారు' అని! ఆ వెంటనే '2019 నాటికి మొత్తం అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న వడ్డీ రూ.14,155 కోట్లు. దీని కంటే జగన్ పాలనలో చేసిన అప్పులపై కడుతున్న వడ్డీనే అధికం అని లోకేష్ పేర్కొన్నారు' అని రాసింది. మొదటి వాక్యంలో మొత్తం వడ్డీ అంతా జగన్ ఖాతాలో వేసేసింది?. అదంతే.. ఈనాడు బుద్దే అలా చెడిపోయిందని అనుకోవాలి. ఇక లోకేష్ విషయానికి వద్దాం. ఆయన ఏమంటున్నారంటే 2019 వరకు అందరు ముఖ్యమంత్రులు కలిసి తెచ్చిన అప్పులపై రూ.14,155 కోట్ల వడ్డీ చెల్లిస్తుండగా, జగన్ హయాంలో రూ.24 వేల కోట్లకు చేరిందీ అని చెప్పారు. అదే టైమ్‌లో ఆయన పోల్చవలసింది చంద్రబాబు ఉమ్మడి ఏపీతోపాటు విభజిత ఏపీలోనూ ముఖ్యమంత్రిగా ఉండగా చేసిన అప్పులెంత? అన్నది విభజిత ఏపీలో 2014-19 మధ్య ఎంత అప్పు తీసుకు వచ్చారన్నది కదా!. అదేమీ చెప్పకుండా లోకేష్ అతి తెలివిని ప్రదర్శించారు. ఈ అంశంపై నెటిజన్లు లోకేష్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. లోకేష్ బాబూ.. అసలు నిజం చెబుదామా? అంటూ వాయిస్ ఆంధ్ర పేరుతో ఒక ట్వీట్ వచ్చింది. అందులో ఇలా ప్రస్తావించారు. 2014-19 చంద్రబాబు హయాంలో అప్పుల భారం ?97,000 కోట్ల నుంచి ?3,46,529 కోట్లకు పెరిగింది! అప్పుల భారం మూడింతలు చేసిన చంద్రబాబు, వడ్డీ పెరిగింది అని జగన్‌పై బురదజల్లడం కామెడీ కాదా?. 2019 నాటికి అప్పులపై కట్టిన వడ్డీ ?14,154 కోట్లు. అదే 2024 నాటికి ?24,944 కోట్లు. వడ్డీ పెరగడానికి కారణం 2014-19 మధ్య టీడీపీ చేసిన భారీ అప్పులే కదా?. జగన్ పాలనలో అప్పులు వచ్చాయి కానీ, సంక్షేమానికి, అభివృద్ధికి ఉపయోగపడ్డాయి. కానీ టీడీపీ హయాంలో అప్పు చేసి.. కమీషన్లు, కాంట్రాక్టర్లు, సింగపూర్ ట్రిప్పులకే ఖర్చు పెట్టారు. అని ఆ ట్వీట్ లో వ్యాఖ్యానించారు. జగన్ హయాంలో 'అమ్మ ఒడి, విద్యా కానుక ఇచ్చారు.. మరి మీ సూపర్ సిక్స్ ఏది మరి? అని ఇంకొకరు ప్రశ్నించారు. వాస్తవాలు చెబితే మైండ్ బ్లాంక్ అవుతుందా బాబూ? అంటూ వైఎస్సార్‌సీపీ ప్రశ్నలు సంధించింది. '%జూ=జ్రూ% హయాంలో ప్రజల జీవితం మెరుగుపడింది. కానీ టీడీపీ హయాంలో మాత్రం అప్పులూ, అవినీతీ తప్ప మిగలలేదు! అని ఆ పోస్టులో వ్యాఖ్యానించింది. ఉమ్మడి ఏపీ విడిపోయేనాటికి విభజిత ఏపీ అప్పు పై ఏడాదికి రూ.7488 కోట్లు చెల్లిస్తుండగా, 2019 నాటికి చంద్రబాబు హయాంలో చేసిన అప్పులు కూడా కలిపి కట్టవలసిన వడ్డీ రూ.15,342 కోట్లు. అంటే అంతకుముందు ముఖ్యమంత్రులందరూ చేసిన అప్పుకన్నా మూడు రెట్లు అధికంగా రుణాన్ని తీసుకురావడమే కాకుండా, డబుల్ మొత్తాన్ని వడ్డీగా చెల్లించవలసి వచ్చిన లెక్కలను వైఎస్సార్‌సీపీ నేతలు తమ సమాధానాలలో వివరించారు. 2019లో అప్పును మూడున్నర లక్షల కోట్లకు తీసుకువెళ్లి కూడా చివరకు జగన్ పదవిలోకి వచ్చే నాటికి వంద కోట్లు మిగిల్చి వెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అప్పుడు జగన్ జీతాలు కూడా ఇవ్వలేరని టీడీపీ నేతలు భావించి ప్రకటనలు కూడా చేశారు. దానిని కదా ఆర్థిక విధ్వంసం అనాల్సింది? ఆ తర్వాత రెండేళ్ల పాటు కరోనా ఉన్నా ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు అమలు చేసిన చరిత్ర జగన్‌ది. అంతేకాదు.. జగన్ దిగిపోయే నాటికి ఏడువేల కోట్లు ఖజానాలో ఉంచి వెళ్లారు. ఈ ఎనిమిది నెలల కాలంలో ఒక్క హామీ అమలు చేయకుండా, అప్పులు మాత్రం రూ.1.30 లక్షల కోట్లు తెచ్చిన ఘనత చంద్రబాబు సర్కార్‌ది అని వైఎస్సార్‌సీపీ నేతలు వాదించారు. ఇది నిజమే.

జగన్ టైమ్‌లో అన్ని పథకాలు అమలై, పోర్టులు, మెడికల్ కాలేజీలు, ఊరూరా భవనాలు నిర్మించినా ఆర్థిక విధ్వంసం అని టీడీపీ కూటమి దుష్ప్రచారం చేస్తుంటుంది. మరి ఈ ఎనిమిది నెలల కాలంలో కాని, అంతకుముందు 2014 టర్మ్‌లో ఐదేళ్లలో కాని నిర్దిష్టంగా ఫలానా అభివృద్ధి చేశామని చెప్పుకోలేని పరిస్థితి టీడీపీది. అప్పుడు రుణమాఫీతో సహా వందల హామీలు అమలు చేయకుండా కాలం గడిపారు. ఇప్పుడు సూపర్ సిక్స్, ఇతర హామీలు అమలు చేయకుండా చంద్రబాబు ప్రభుత్వం గల్లాపెట్టె ఖాళీ అంటూ కథలు చెబుతూ, మరోవైపు ధారాళంగా అప్పులు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే యత్నం చేస్తోంది. 2024 ఎన్నికలకు ముందు చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు జగన్ ప్రభుత్వం రూ.14 లక్షల కోట్ల అప్పు చేసిందని ప్రచారం చేశారు. తీరా చూస్తే అది రూ.ఏడు లక్షల కోట్లు కూడా లేదు. అందులో చంద్రబాబు ప్రభుత్వ టైమ్‌లో వచ్చిందే సుమారు రూ.మూడు లక్షల కోట్లు ఉంది. అయినా దాని గురించి చెప్పకుండా మొత్తం జగన్ అకౌంట్‌లోవేసి ఎల్లో మీడియాలో ప్రచారం చేస్తుంటారు. అదేకాదు. ఇటీవలి కాలంలో కేంద్రం ఇచ్చిన లెక్కల ప్రకారం జగన్ టైమ్‌లో జీఎస్డీపీ, జీఎస్టీలలో ఏపీలో వృద్దిలో ఉంటే, చంద్రబాబు అధికారంలోకి వచ్చిన ఈ ఎనిమిది నెలల్లో మైనస్‌లోకి వెళ్లింది.

జగన్ టైమ్ లో మైనింగ్ శాఖలో 2023-24లో ఆదాయం రూ.4800 కోట్లు కాగా, అది చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చాక ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.మూడు వేల కోట్ల వరకే ఉందట. చంద్రబాబు 2014 టర్మ్‌లో మైనింగ్ శాఖ ఆదాయం రూ.8161 కోట్లు ఉంటే, జగన్ ఐదేళ్లలో రూ.17,732 కోట్ల ఆదాయం సాధించింది. అయినా కూటమి నేతలు జగన్ టైమ్ లో ఆర్థిక విధ్వంసం జరిగిందని తప్పుడు ప్రచారం చేస్తారు. దానివల్లే తాము సూపర్ సిక్స్ హామీలు అమలు చేయలేక పోతున్నామని ప్రజలను ఏమార్చే యత్నం చేస్తున్నారు. అబద్దాలు చెప్పడంలో చంద్రబాబు మొనగాడు అని దేశవ్యాప్తంగా ఆయా పార్టీల వారు భావిస్తారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అచ్చంగా అదే బాటలో నడుస్తున్నారు. వారిద్దరితో పోటీ పడి లోకేష్ కూడా తనకు తోచిన అబద్దాలను ప్రచారం చేయడం ద్వారా ప్రజలలో ఉండాలని తలపెట్టినట్లు అనిపిస్తుంది. ఒకవైపు కుంభమేళాలో పుణ్యస్నానాలకు కుటుంబ సమేతంగా వెళ్లి వచ్చిన లోకేష్ ఇలాంటి అసత్యాలను చెబితే పాపం అనిపించదా!.

## ఏపీలో అతిపెద్ద కెరీర్ ఫెయిర్

-మొదటిపేజీ తరువాయి

నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు. ఏపీలో నిరుద్యోగులకు మంత్రి నారా లోకేశ్ గుడ్‌న్యూస్ చెప్పారు. విశాఖలోని గీతం వర్సిటీ వేదికగా నిర్వహించే అతిపెద్ద కెరీర్ ఫెయిర్ లో భాగస్వాములు కావాలని కోరారు. 49 అగ్రశ్రేణి ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీల్లో 10,000ం ఉద్యోగావకాశాలను కల్పించడమే లక్ష్యంగా ఈ కెరీర్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్లు 'ఎక్స్'లో పేర్కొన్నారు. దీనికి సంబంధించిన పోస్టర్‌ను ఆయన గురువారం సాయంత్రం విడుదల చేశారు.

**జాబ్ మార్కెట్ ట్రెండ్స్:**

**2030 నాటికి ఏ ఉద్యోగాలు పెరుగుతాయ్? ఏవి తగ్గుతాయ్?**

ఏపీ ఉన్నత విద్యామండలి, ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీస్ కంపెనీస్ ఈ మేళా నిర్వహిస్తోంది. మార్చి 5, 6 తేదీల్లో విశాఖలోని గీతం విశ్వవిద్యాలయం వేదికగా కెరీర్ ఫెయిర్ ఉంటుందని లోకేశ్ తెలిపారు. 2004, 2025 పాస్‌అవుట్ (టెక్, ఆర్ట్స్, సైన్స్, ఐటీఐ, పాలిటెక్నిక్ అండ్ డిప్లమా) విద్యార్థులు దీనికి అర్హులు. తొలుత వచ్చిన వారికి తొలి ప్రాధాన్యం ప్రాతిపదికగా ఈ కెరీర్ ఫెయిర్ సాగుతుంది. అభ్యర్థులు మార్చి 3లోగా ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలి. భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ అవకాశాన్ని యువత మిస్ చేసుకోవద్దని లోకేశ్ సూచించారు.

## ప్రజలు, దేవుడు.. అంతా చూసున్నారు

-మొదటిపేజీ తరువాయి

పాలన ఎక్కువ రోజులు కొనసాగదు" అని వైఎస్ జగన్ అన్నారు. ఇదిలా ఉంటే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఏపీఎఫ్‌టీవీడీసీ ఛైర్మన్‌గా పోసాని పని చేశారు. అయితే ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన తన పదవికి రాజీనామా చేశారు. ఆపై ప్రెస్ మీట్ నిర్వహించి మరీ ఇకపై రాజకీయాలు మాట్లాడబోనని, వాటికి దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే.. అనూహ్యంగా హైదరాబాద్‌లో ప్రత్యక్షమైన అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీసులు.. ఆయనపై కేసు నమోదైందని చెబుతూ అప్పటికప్పుడే ఆయన భార్యకు నోటీసులు అందజేసి వెంట తీసుకెళ్లారు. తన ఆరోగ్యం బాగోలేదని, భోజనం చేసి తానే వస్తానని చెప్పినా వినలేదు. ఈ క్రమంలో పోసాని కుటుంబ సభ్యులతోనూ రాయచోటి పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. మరోవైపు పోసానిని ఎక్కడికి తీసుకెళు న్నారనే విషయం కూడా చెప్పకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. గతంలో.. సినిమా పరిశ్రమపై విమర్శలు చేశారని జనసేన నేత మణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోసాని కృష్ణ మురళిపై అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్లో కేసు నమోదైనట్లు తెలుస్తోంది. పోసానిపై 196, 353(2), 111 రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు.

## అక్రమ నిర్మాణాలకు మార్గదర్శకాలు విడుదల

-మొదటిపేజీ తరువాయి

వచ్చేలా చూడాలి. నిర్మాణం పూర్తయ్యే వరకు ప్లాన్ ప్రదర్శించేలా చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అధికారులు బిల్డింగ్ ప్లాన్, నిర్మాణాన్ని తనిఖీ చేయాలి. డీవియేషన్ సరిచేసే వరకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇవ్వవద్దు. డీవియేషన్ ఉన్న నిర్మాణాలకు ఆక్యుపేషన్ సర్టిఫికెట్ ఇస్తే చర్యలు తీసుకోవాలి. నివాసయోగ్య ధ్రువపత్రం ఇస్తేనే తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ కనెక్షన్లు ఇవ్వాలి. అక్రమ నిర్మాణాలకు ట్రేడ్, బిజినెస్ లైసెన్స్‌లు జారీ చేయొద్దు. జోనల్ ప్లాన్‌లోనూ డీవియేషన్ లేకుండా నిర్మాణాలు ఉండేలా చూడాలి. నివాసయోగ్య పత్రం చూశాకే బ్యాంకులు నిర్మాణాలపై రుణాలు ఇవ్వాలి.

## ఓ వైపు రాజీనామాలు..మరో వైపు ఒత్తిళ్లు

**కడప :** నేతల వరుస రాజీనామాలు ఓవైపు టెన్షన్ పెడుతుంటే.. ఉన్న నాయకుల్లో ఆధిపత్య పోరు వైసీపీని మరింత కార్నర్ అయ్యేలా చేస్తోంది. మిగతా చోట్ల ఎలా ఉన్నా? జగన్ సొంత జిల్లాలోనే ఫ్యాన్ రెక్కలు చప్పుడు చేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయ్. లీడర్లను కాపాడుకోవడానికి జగన్..చాలా కష్టపడుతున్నారనే ప్రచారం జరుగుతోంది.జమ్మలమడుగులో కీలక నేతలు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ పార్టీని డైలమాలో పడేస్తున్నారట. జమ్మలమడుగు రగడకు చెక్ పెట్టకపోతే ఉన్న పార్టీ కేడర్ జారుకునే పరిస్థితి కనిపిస్తోంది. మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి మధ్య.. జమ్మలమడుగు జగడం నడుస్తోంది. జగన్ ఎన్నిసార్లు సర్దిచెప్పినా.. పరిస్థితి మళ్లీ మొదటికే వస్తోందనే గుసగుసలు వినిపిస్తున్నాయ్.ఆ మధ్య సుధీర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి మధ్య సయోధ్య కుదిర్చిన జగన్.. జమ్మలమడుగులో చెరో మూడు మండలాలు చూసుకోమని చెప్పి పంపించారు. ఎవరికి కేటాయించిన మండలాల్లో.. అప్పటి నుంచి వాళ్లు కార్యక్రమాలు చేసుకుంటూ వస్తున్నారు. ఐతే కొద్దిరోజుల పాటు అంతా బాగానే ఉంది. ఇన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి.. ఇప్పుడు జమ్మలమడుగు పార్టీ కార్యాలయానికి తరచుగా వస్తున్నారు.ఇదే మరోసారి చర్చకు దారి తీస్తుంది. మరోవైపు ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పార్టీ కార్యక్రమాలతో పాటు? రైతు నిరసనలను అజెండాగా పెట్టుకుని తనకు కేటాయించిన మండలాల్లో పార్టీ బలోపేతం దిశగా ముందుకు వెళ్తున్నారు. ఇప్పుడు సుధీర్ రెడ్డి రాకతో వైసీపీ కేడర్ కన్ఫ్యూజన్‌లోకి వెళ్తున్నట్టు టాక్.రామసుబ్బారెడ్డికి కేటాయించిన మండలాల్లో.. ఇప్పుడు సుధీర్ రెడ్డి పర్యటించడం కొత్త చర్చకు దారి తీస్తోంది. లోకల్‌గా ఫ్యాన్ పార్టీకి ట్రబుల్ క్రియేట్ చేస్తోంది. సుధీర్‌రెడ్డి మీద వ్యతిరేకంతో ఉన్న కొందరు నేతలు.. ఎవరి దారి వారు చూసుకునేందుకు కూడా రెడీ అవుతున్నారట. వైసీపీ నుంచి జంప్ అయ్యే ప్రయత్నాలు కూడా మొదలుపెట్టారని ప్రచారం జరుగుతోంది. రామ సుబ్బారెడ్డి అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనడానికి వెళ్లారు. ఇలాంటి టైమ్‌లో జమ్మలమడుగులో సుధీర్ రెడ్డి పర్యటించగా.. ఈ విషయాలను పార్టీ కేడర్ జగన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. తమకు ఒక్క లీడర్‌ను కేటాయించాలని కోరినట్లు టాక్. దానికి కొంత టైమ్ పడుతుందని.. త్వరలోనే అన్నీ సెట్ అవుతాయని చెప్పి వాళ్లను జగన్ తిరిగి పంపించినట్లు తెలుస్తోంది.ఏమైనా జమ్మలమడుగు ఆధిపత్య జగడం.. ఇప్పుడు వైసీపీని ప్రమాదంలో పడేసేలా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయ్. సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించకపోతే.. పార్టీ కేడర్ చేయి జారిపోయే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయ్.

## తగ్గేదెలా... వైసీపీపై పవన్ యాక్షన

**విజయవాడ :** పవన్‌తో పెట్టుకుంటే ఏమవుతుందో.. పవన్ రంగంలోకి దిగితే ఎలా ఉంటుందో చెప్పడానికి.. అసెంబ్లీ సాక్ష్యంగా మారింది. ఒక్కో మాట.. ఒక్కో తూటాలా వినిపించింది. స్వరం మారేదే లేదు.. స్టాండ్‌లో మార్పు లేదు అన్నట్లుగా ఫ్యాన్ పార్టీని చెడుగుడు ఆడుకున్నారు పవన్. పొత్తుల నుంచి అసెంబ్లీలో వైసీపీ ఎత్తుల వరకు.. కొన్నింటికి క్లారిటీ, ఇంకొన్నింటికి తన మార్క్ వార్నింగ్ ఇచ్చారు. సేనాని ఈజ్ బ్యాక్ అనిపించారు.వైసీపీ, పవన్ యుద్ధం.. ఎప్పటికీ చల్లారనిది! అదే అనిపించింది అసెంబ్లీ సమావేశాల్లో డిప్యూటీ సీఎం మాటలు వింటే. నిజానికి ఎన్నికల ముందు ఫ్యాన్ పార్టీని పవన్.. అంశాలవారీగా చీల్చి చెండాడారు. డిప్యూటీ సీఎం అయ్యాక.. పాలనపై మీదే ఫోకస్ పెట్టి తన పని తాను చేసుకోపోతున్నారు. ఐతే వైసీపీ నుంచి మాత్రం విమర్శలు ఆగలేదు.కూటమిలో లుకలుకలు స్టార్ట్ అయ్యాయని.. పవన్ దూరం జరుగుతున్నారంటూ సోషల్‌మీడియా వేదికగా వైసీపీ ప్రచారం మొదలుపెట్టింది. ఐతే వాటిపై ఇన్నాళ్లు మౌనంగా ఉన్న పవన్.. అసెంబ్లీ సాక్షిగా విరుచుకుపడ్డారు. పాత పవన్‌ను గుర్తు చేశారు. అదే ఫైర్.. అదే దూకుడు.. తగ్గేదే లే, తగ్గింది లే అన్నట్లుగా పవన్ మాటలు వినిపించాయ్.అసెంబ్లీ సమావేశాల మొదటిరోజు 20 నిమిషాలు మాత్రమే సభకు హాజరైన వైసీపీ ఎమ్మెల్యేలు.. గందరగోళం క్రియేట్ చేశారు. స్పీకర్ పోడియం ఎదుట నిరసన తెలపడంతో పాటు.. గవర్నర్ ప్రసంగాన్ని అడ్డగించే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత సభ నుంచి వాకౌట్ చేశారు. సభలో జగన్ తీరుపై.. పవన్ తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు.ప్రతిపక్ష హోదా రాదని ఫిక్స్ అవ్వాలంటూ చురకలు అంటించారు. దీనిపై వైసీపీ రియాక్ట్ అవగా.. శాసనసభ వేదికగా పవన్ ఫైర్ అయ్యారు. వైసీపీ సభ్యుల తీరు చూస్తే టెర్రరిజం గుర్తుకు వచ్చిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పేరెత్తి చెప్పకపోయినా.. వైసీపీ ప్రతీ మాటకు కౌంటర్ ఇచ్చారు. పవన్ మాటలు.. ఫ్యాన్ పార్టీకి తగలాల్సినచోట తగినట్లు అనిపించాయ్.వైసీపీ చేసిన రచ్చకు తాను క్షమాపణ చెప్తున్నానంటూ.. ఫ్యాన్ పార్టీని దిమ్మతిరిగే షాక్ ఇచ్చారు పవన్. ఇది రాజకీయంగా జనసేనకు కలిసివచ్చే అవకాశాలు లేకపోలేదు. కూటమి విషయంలో స్ట్రాంగ్ స్టేట్‌మెంట్ ఇచ్చారు. పదేళ్లు కూటమిగానే ఉంటాం.. అధికారం తమదే అన్న పవన్ ఇప్పుడు మరో ఐదేళ్లు పెంచారు.కూటమి ప్రభుత్వం 15ఏళ్లు కొనసాగుతుందని చెప్పారు.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

## ప్రకాశం

# శంభో శంకర....




**కన్నుల పండుగలా సాగిన పొదిలి నిర్మ మహేశ్వరుడి రథోత్సవం...**
**వేలాదిగా హాజరైన భక్తులు**
**ఆకట్టుకున్న కాంతారాలు**
**పోలీసుల పటిష్ట బందోబస్తు**
**ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్**
**కందుల వేణుకు ఘన స్వాగతం పలికిన ఆయల ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)

హరహర మహాదేవ శంభో శంకర అంటూ పొదిలి పట్టణంలో దక్షిణ కాశీగా పేరు గాంచిన శ్రీ నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం గురువారం అత్యంత వైభవోపేతంగా సాగింది. ఈ రథోత్సవ వేడుకకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల వేణుగోపాల్‌రెడ్డి, మండల తాసిల్దార్ ఎం వి కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు, ఉభయ దాతలు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ కార్య నిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డి,











ప్రతిపాదిత దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్, మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ఇతర నాయకులు వారికి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రథ నిర్మాణదాత సామంతపూడి నాగేశ్వరరావు దంపతులు ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. తొలుత ఆలయ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకటరామయ్య ఏర్పాటు చేసిన ప్రత్యేక కళారూపాలతో ఎడ్ల బండి పై మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సోదరుడు కందుల వేణుగోపాల్‌రెడ్డిని ఊరేగింపుగా శివాలయానికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాంతారాలు చేసిన నృత్యాలు భక్తులను, అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉభయదాతల ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం రథోత్సవం ప్రారంభమైంది. రధాన్ని లాగేందుకు భక్తులు వేలాదిగా తరలివచ్చారు. మహిళా భక్తులు కూడా రథం లాగేందుకు పోటీపడ్డారు. పొదిలి చిన్న బస్టాండు, పెద్ద బస్టాండు, రథం రోడ్డు మీదుగా కనుల పండుగ అత్యంత ఘనంగా ఉత్సవం తిరిగి శివాలయంకు చేరుకుంది. వేలాదిగా తరలివచ్చిన భారీ జన సందోహంతో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. పెద్ద బస్టాండ్ వద్ద రథం రోడ్లోకి తిరిగిన స్వామివారి ఉత్సవ కార్యక్రమం అనంతరం అక్కడ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న వారు వెనుతిరిగి వెళ్లే క్రమంలో ద్విచక్ర వాహనాలు, ఇతర భారీ వాహనాలతో సుమారు అరగంట పాటు ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచి పోయాయి. పోలీసులు ఎంత వారించినా ట్రాఫిక్ అదుపులోకి రాలేదు. (తరువాయి 4లో...)

# కట్టుకథలు చెప్పొద్దు

**సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికల పైనే ఆధారపడకుండా**
**మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**
**నీటి సరఫరాలో అవకతవకలు జరిగితే బాధ్యులపై చర్యలు**
**ఇంకుడు గుంతలు నిర్మాణంతో పరిసరాలు పరిశుభ్రం**
**రైతుల సమక్షంలోనే భూ సర్వే నిర్వహించాలి**
**యర్రగొండపాలెం నియోజకవర్గంలో కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆకస్మిక పర్యటన**



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 27)

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టకుండా కట్టుకథలు చెబుతూ కాలక్షేపం చేస్తామంటే చూస్తూ ఊరుకోబోనని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా హెచ్చరించారు. కేవలం సచివాలయ ఉద్యోగులు ఇచ్చే నివేదికలపైనే ఆధారపడకుండా మండల స్థాయి అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆమె స్పష్టం చేశారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాద్‌తో కలిసి ఆమె యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన పలు శాఖల మండల స్థాయి అధికారులతో ఎర్రగొండపాలెంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఆమె సమీక్ష నిర్వహించారు. వేసవి దృష్ట్యా తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిస్థితిని బట్టి డీప్ బోర్లు, ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని స్పష్టం చేశారు. ట్యాంకర్ల ద్వారా సరఫరా లో సహేతుకత ఉండాలని చెప్పారు. ఈ నీటి సరఫరాలో అవకతవకలు జరిగితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు. తాగునీటి నాణ్యత నిర్వహణలో నిర్లక్ష్యం ఉండరాదని, క్లోరినేషన్ తో పాటు అవసరమైన (తరువాయి 4లో...)

# శివాలయం హుండీ ఆదాయం రూ.5,99,070

**గతేడాదితో పోలిస్తే రూ.80 వేల పై చిలుకు పెరిగిన ఆదాయం**

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)

పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.5,99,070 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. (తరువాయి 4లో...)








# శంభో శంకర....



బ్రిడ్జి పైన ఎటు వాహనాలు వెళ్లేందుకు వీలు లేకపోవడంతో చిన్నపిల్లలతో వచ్చిన మహిళలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మండుటెండలో ప్రజలు తీవ్ర ఒత్తిడి గురయ్యారు. ఎట్టకేలకు పోలీసుల సమయస్ఫూర్తితో ట్రాఫిక్ నియంత్రణ చేశారు. దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ పర్యవేక్షణలో పొదిలి సిఐ టి వెంకటేశ్వర్లు సూచనల మేరకు పొదిలి, టివిపల్లి ఎస్ఐలు వి వేమన, బ్రహ్మనాయుడు, పోలీసు సిబ్బంది పటిష్ట బందోబస్తు నిర్వహించారు. రథోత్సవ వేడుకకు హాజరైన వేలాది మంది భక్తులకు భారీగా అన్నదానం, మజ్జిగ, మంచినీటిని అందిస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు దాతలు ఏర్పాటు చేశారు. పొదిలి విశ్వనాధపురం నుండి అడుగడుగునా రథం రోడ్డు శివాలయం సెంటర్, పెద్ద బస్టాండ్, చిన్న బస్టాండ్, ఒంగోలు రోడ్డు ప్రతి వీధి మలుపు వద్ద ఎవరికి వారు తమకు నచ్చిన విధంగా సంఘాలు, సమూహాలుగా ఏర్పడి పెద్ద ఎత్తున వేలాదిమందికి అన్నదానము ఇతర పానీయాలు అందించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు నడుమ రెండు రోజుల పాటు నిర్విరామంగా శివరాత్రి వేడుకలను అధికారులు ముగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ప్రతిపాదిత చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, ఇతర టీడీపీ నేతలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది సహకారంతో ఘనంగా రథోత్సవ వేడుక ముగిసింది. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, ముల్లా ఖుద్దూస్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ (పండు), జిల్లా ముస్లిం మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష, టిడిపి నాయకులు ఉలవా గోపి, మాజీ శివాలయం కమిటీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, మాజీ జడ్పీటిసి కాటూరి వెంకట నారాయణబాబు, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, గోగినేని వెంకట్రావు, ఎ అంజిరెడ్డి, సోమయ్య, తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, తానికొండ వెంకట్రావు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, ముని శ్రీనివాసులు, యాసీన్, ఇతర నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.






















































# కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యం

## - దేశంలోనే ఎక్కువ సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ టీడీపీ - పార్టీ సభ్యత కార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 27)


కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మంగా నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమం సంబంధించిన సభ్యత కార్డులను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదగా పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమానికి తొలి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటి సభ్యత్వాలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలిపారు. దేశంలో ఏ పార్టీకి లేనంత మంది కార్యకర్తలు బలం తెలుగుదేశం పార్టీకి ఉందని, ఇటువంటి పార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ కార్యకర్తలకు పార్టీ సభ్యత్వం ఉండి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే వారి కుటుంబానికి అండగా ఉండేందుకు 5 లక్షల రూపాయల ప్రమాద బీమా ను కల్పించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలుగుదేశం పార్టీ కార్యకర్తల కుటుంబ పిల్లలకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతూ, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా నాణ్యమైన విద్యను అందజేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, షేక్ రఫీ చదలవాడ కొండయ్య ,చిలకపాటి మధుబాబు, ముచ్చు శ్రీను, వడ్డేళ్ల రవిచంద్ర, పొడపాటి మహేష్, చుండూరి శ్రీను, షేక్ సలాం ముచ్చు వేణు, మధిర మధు, పులి నాగరాజు ముప్పవరపు వేణు, మంగపాటి శ్రీనివాసరావు దివి శ్రీను, గుమ్మడి బ్రహ్మయ్య, కాకుమాని మాల్యాద్రి , ఇతర ముఖ్యనేతలు పాల్గొన్నారు.





# ప్రభుత్వ భూమిలో ఇల్లు నిర్మించుకున్న వాళ్లు రెగ్యులైజేషన్ చేసుకోవచ్చు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 27)



ప్రభుత్వ భూమిని అర్హత లేకుండా ఆక్రమించుకొని పురిల్లు గాని, పక్కా ఇల్లు గాని నిర్మించుకొన్న వాళ్లకి 29.01.2025 తేదీన వచ్చిన జీవో నెంబర్ 30 ప్రకారం రెగ్యులైజేషన్ అఫ్ ఆన్ఆఫ్జబల్ ల్యాండ్స్ కింద జీవో ఇవ్వడం జరిగిందని తడ తహసిల్దార్ యన్ శరత్ బాబు మీడియా ముఖంగా తెలిపారు. ఆక్రమణ చేసిన ప్రతి ఒక్కరూ రెగ్యులైజేషన్ చేసుకోవచ్చని తెలిపారు. రెగ్యులైజేషన్ చేసుకోవడానికి బిపిఎల్ ఫ్యామిలీ అయి ఉండాలని, నెలసరి ఆదాయం 10 నుండి 20 వేలు మాత్రమే అయి ఉండాలని తెలిపారు. హౌస్ సైట్ రెగ్యులైజేషన్ గ్రామ సచివాలయంలో చేసుకోవాలని, హౌస్ టాక్స్, కరెంట్ బిల్లు, హౌస్ సైట్‌కి సంబంధించి డాక్యుమెంట్ ఏదైనా ఉంటే గ్రామ సచివాలయంలో రెగ్యులైజేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు. హౌస్ సైట్ 150 (స్కోర్ యాడ్) వారికి ఉచితంగా, 150 నుండి 300 స్క్వేర్ యాడ్ వరకు బేసిక్ వ్యాల్యూలో 15% తో రెగ్యులైజేషన్ చేస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని తడ మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ఏ ఆధారాలు లేని వాళ్ళు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ స్థలాలను రెగ్యులైజేషన్ చేసుకోవాలని తహసీల్దార్ తెలిపారు.

# పొగాకులో అన్య పదార్థాల నిర్మూలనపై శిక్షణ



(షణ్ముగ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 27)

పొగాకు బోర్డు ఒకటో వేలం కేంద్రం పరిధిలోని చవటపాలెం గ్రామంలో ఆకు రెలుపు, క్యూరింగ్, గ్రేడింగ్, పొగాకులో అన్య పదార్థాల నిర్మూలన వంటి అంశాలపై రైతులకు , సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. గురువారం వేలం నిర్వహణ అధికారి ఎమ్ కిరణ్ మాట్లాడుతూ అడుగు ఆకులు వొదిలేసి పక్వానికి వచ్చిన వాటిని మాత్రమే రెలచాలి అని అన్నారు. ఆకు అల్లిక సమయంలో టార్పాలిన్ పట్టాలు విడిగా వాడాలి అన్నారు. గ్రేడింగ్ సమయంలో బుట్టలను అందు బాటులో ఉంచుకొని అన్య పదార్థాలను, అందులో వేయాలని చెప్పారు. బ్యారన్‌లో కురోమీటర్ వాడాలని దీనివలన అగ్ని ప్రమాదాలను నివారించ వచ్చని తెలిపారు. బ్యారెన్‌లో క్యురింగ్ సమయం లో తీసుకోవలసిన మెలుకువలు, జాగ్రత్తలు గురించి తెలియజేశారు. సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్ శివ కుమార్ మాట్లాడుతూ క్యూరింగ్‌ల వారీగా పొగాకు మండెలు పెట్టుకోవాలని ఈ సంవత్సరం గ్రేడ్‌లు వారీగా మార్కెట్ ఉంటుందన్నారు. కాబట్టి బేల్స్ కూడా అలానే కట్టుకోవాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఐ మేనేజర్ కుమారి శ్రీ లేఖ, పొగాకు బోర్డు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అవుతు శ్రీధర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 27)

నెల్లూరు జైలులో ఉన్న గుంటూరుకి చెందిన వైసీపీ సోషల్ మీడియా ఆక్టివిస్ట్ అవుతు శ్రీధర్‌రెడ్డిని నెల్లూరు సెంట్రల్ జైలుకు వెళ్లి పరామర్శించారు ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డితో మాట్లాడి ఆరోగ్య విషయాలు, జైలులోఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పూర్తి అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. జైలులో ఉన్న పరిస్థితులు తెలుసుకొని అక్కడ జైలు సూపరెండెంట్‌తో మాట్లాడారు. వయసు రీత్యా, ఆరోగ్య రీత్యా శ్రీధర్‌రెడ్డికి కొన్ని ఇబ్బందులు ఉన్నందున ఆయనకు ఏ ఇబ్బంది రాకుండా చూడాలని సూపరింటిండెంట్‌ను కోరారు.

# రథోత్సవంలో పాల్గొన్న బెల్లంకొండ విజయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)

పొదిలిలో నిర్మమహేశ్వర ఆలయంలో శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవ పూజా కార్యక్రమాల్లో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్‌తో కలిసి పూజా కార్యక్రమాలలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి పాల్గొన్నారు. పొదిలి మహాశివరాత్రి పర్వదిన ముగించుకొని నేడు రథోత్సవ సందర్భంగా పొదిలి సెంటర్లో రథోత్సవానికి వచ్చిన భక్తులకి మజ్జిగ ఏర్పాటు చేసింది భారతీయ జనతా పార్టీ. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ బిజెపి ఇన్‌ఛార్జి పివి కృష్ణారావు, పొదిలి మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాదర్బాషా, పువ్వాడ నారాయణ, ఎస్ కే భాష, చంద్రశేఖర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.




# సాయిబాబా మందిరంలో మానుగుంట పూజలు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 27)

మండలంలోని కె రాజుపాలెం సాయిబాబా మందిరంలో గురువారం మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి సాయిబాబాని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శివాలయం హుండీ ఆదాయం రూ.5,99,070



వివరాల్లోకి వెళితే పొదిలి శ్రీ నిర్మమహేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవోపేతంగా రెండు రోజులుగా సాగాయి. గురువారం రథోత్సవంతో వేడుకలు ముగిశాయి. అనంతరం ఆలయ ఆవరణలో గురువారం సాయంత్రం ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి నర్రా నారాయణరెడ్డి, ఆలయ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య, ఇతర కార్యాలయ సిబ్బంది సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం చేపట్టారు. హుండీ ఆదాయం రూ.5,99,070 వచ్చిందని ఈఓ తెలిపారు. గతేడాది రూ.5,17,903 లు రాగా ఈ ఏడాది రూ.81,167 ఆదాయం పెరిగినట్లు ఆయన తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బంది, భక్తులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# కట్టుకథలు చెప్పొద్దు





పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. తమకు తాగునీళ్లు లేవని ప్రజలు ఫిర్యాదు, ఆందోళన చేసే పరిస్థితి తలెత్తితే ఆయా మండలాల ఆర్ .డబ్ల్యు .ఎస్. ఏ.ఈలతో పాటు ఎం.పి.డి.ఓ. ల పైనా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. తాగునీటి సమస్యలపైనా స్థానిక ప్రజలతో అధికారులు మాట్లాడాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వం కూడా ఐవిఆర్ఎస్ ద్వారా ప్రజల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుంటున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్నిచోట్ల ఆయా కేంద్రాలను పది రోజుల్లోగా పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. పి - 4 సర్వే పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ చెప్పారు. మొక్కుబడిగా కాకుండా ఈ సర్వే ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించాలని అన్నారు. ఫారం పాండ్స్, అదేవిధంగా ఇంకుడుగుంతల ప్రాధాన్యాన్ని కూడా రైతులకు, ప్రజలకు వివరించి వీటిని నిర్మించుకునేలా చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. ఫారం పాండ్స్ నిర్మాణంలో ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను ఉల్లంఘించకుండా కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు నిరంతరం పర్యవేక్షిస్తూ ఉండాలని కలెక్టర్ చెప్పారు. మిస్సింగ్ సిటిజన్స్ సర్వే, ఆధార్ కార్డు లేని బాలలను గుర్తించి వారికి ఆధార్ కార్డులను మంజూరు చేసేలా తీసుకోవలసిన చర్యలను కూడా వేగవంతం చేయాలని చెప్పారు.



దీనికి ముందుగా ఎర్రగొండపాలెంలోని రక్షిత మంచినీటి పథకాన్ని పరిశీలించారు. ఈ ప్లాంట్ సామర్థ్యము, క్లోరినేషన్ చేస్తున్న విధానాన్ని అధికారులు ఆమెకు వివరించారు.

**ప్రజలతో ముఖాముఖి....**

తొలుత పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మండలాలలోని పలు గ్రామాలలో కలెక్టర్ సుడిగాలి పర్యటన చేశారు. పుల్లల చెరువు తహసీల్దార్ కార్యాలయాన్ని, ఎంపీడీవో కార్యాలయాన్ని ఆమె తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో రీ సర్వే, మ్యుటేషన్ల తీరును ఆన్లైన్లో పరిశీలించారు. అదే మండలంలోని పిడికిటి వారి పల్లెలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మిస్తున్న ఫారం పాండ్ ను పరిశీలించారు. చాపల మడుగు గ్రామంలో పి-4 సర్వేను, ఉపాధి హామీ నిధులతో నిర్మించిన మినీ గోకులం షెడ్డును పరిశీలించి పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా పై ప్రజలతో మాట్లాడారు. ఈ గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వేను పరిశీలించారు. రైతుల సమక్షంలోనే సర్వే నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. దీని కోసం ముందస్తుగా రైతులకు నోటీసులు ఇవ్వాలని అన్నారు. చెన్నంపల్లి హ్యాబిటేషన్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తేకపోవటంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారం రోజుల్లోగా దీనిని పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చి తనకు నివేదిక పంపాలని

ఆదేశించారు. యర్రగొండపాలెం మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఇంకుడు గుంతలు నిర్మించుకోవటం ద్వారా పరిసరాలు శుభ్రంగా ఉంటాయని, భూగర్భ నీటిమట్టం కూడా పెరుగుతుందని చెప్పారు. అందుకే వీటి నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ ఇంకుడుగుంత అవసరం అన్నారు. ఇదే గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కూడా కలెక్టర్ పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సరఫరా పై స్థానికులతో ఆమె మాట్లాడారు. మంచినీటిని సరఫరా చేస్తున్న తీరు, వాటి నాణ్యత పరీక్షలపై ఆరా తీశారు. మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం, క్షేత్రస్థాయి పర్యటనలో కలెక్టర్ వెంట డ్వామా పి.డి. జోసఫ్ కుమార్ , జడ్పి సీఈవో చిరంజీవి, డిపిఓ వెంకటనాయుడు, ఆర్. డబ్ల్యు. ఎస్. ఎస్.ఈ. బాల శంకరరావు, సర్వే శాఖ సహాయ సంచాలకులు గౌస్ బాషా, డివిజను, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా డిఆర్‌పీ జిల్లా అధికారి రత్నప్రసాద్ ఆధ్వర్యంలో డిస్టిక్ రిసార్ట్స్ పర్సన్



(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 27)
బాల్య వివాహాలు లింగ వివక్షత ఫోక్సో యాక్టు చైల్డ్ మ్యారేజెస్ పై అంగన్వాడి టీచర్లకు సిబ్బందికి గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న వయసులో పెళ్లిళ్లు చేసుకుంటే వాటి వల్ల కలిగే నష్టాలను లింగ వివక్షత ఫోక్సో కేసు వాటి సెక్షన్లు ఏ సెక్షన్ కి ఎంత కాలం శిక్ష పడుతుందని, చట్టాలపై అవగాహన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విక్టోరియా, సూపర్వైజర్ మాధవి లత, పొన్నలూరు, మర్రిపూడి, కొండపి సూపర్వైజర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## హోరా హోరీగా కబడ్డీ ఫైనల్స్ ప్రథమ బహుమతి కైవసం చేసుకున్న వైజాగ్ జట్టు




(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)
పొదిలిలో మహాశివరాత్రి సందర్భంగా శ్రావణి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల రాష్ట్ర స్థాయి మహిళా కబడ్డీ పోటీలలో గురువారం హోరా హోరీగా జరిగిన ఫైనల్స్ లో వైజాగ్ అమ్మాయిలు మొదటి బహుమతిని సొంతం చేసుకున్నారు. రెండో బహుమతి విజయనగరం, మూడవ బహుమతి ప్రకాశం, నాలుగో బహుమతిని చిత్తూరు టీంలు గెలుచుకున్నాయి. వారికి ఈ కబడ్డీ ప్రోగ్రాంకి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు జనసేన పార్టీ మున్సిపల్ కౌన్సిలర్ మలగా రమేష్ , మొదటి బహుమతి స్పాన్సర్ అయిన యుద్ధం శ్రీను (ప్రకాశం జిల్లా పొదిలి మండలం బైక్ యూనియన్ ప్రెసిడెంట్) వైజాగ్ టీం అమ్మాయిలకు మొదటి బహుమతిగా రూ. 30,000లను అందించారు. రెండో బహుమతిని ఆముదాలపల్లి జనసేన నాయకులు దారిమడుగు రమేష్ రూ. 20,000లను ప్రకటించి విజయనగరం టీంకి అందజేయడం జరిగింది. మూడు,నాలుగు టీంలకు రాంనగర్ జనసేన నాయకులు మారాబత్తిన స్వాములు చేతుల మీదుగా రూ. 15,000, రూ. 10,000 ప్రకాశం, చిత్తూరు టీమ్లకు అందించారు.

## రైతు విశిష్ట సంఖ్య పై ర్యాలీ



(షణ్ముఖ వెలుగు,పెద్దారవీడు, ఫిబ్రవరి 27)
మండలంలోని వ్యవసాయ అధికారిని సిద్ధినాయనపల్లి , పెద్దారవీడు, పుచ్చకాయలపల్లిలో రైతు విశిష్ట సంఖ్య గురించి ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ లో రైతులు, మండల వ్యవసాయ అధికారిని కె బుజ్జి బాయి , గ్రామ వ్యవసాయ సహాయకులు , రైతులు పాల్గొన్నారు. అలాగే ఈ ర్యాలీ లో రైతు సోదరులనుద్దేశించి మండల వ్యవసాయ అధికారి, కే.బుజ్జి బాయి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య గురించి పలు విషయాలను వివరించారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 11అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య ఆధార్ కార్డు తరహాలో రైతులకు అందించనుంది. కావున పొలము ఉన్న ప్రతి రైతు కూడా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వివిధ పథకాలు రాయితీలు పొందాలంటే ఈ 11 అంకెల విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) తప్పనిసరిగా నమోదు చేపించుకోవాలన్నారు. రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతుకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావటం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం.ఇది వ్యవసాయం రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సమన్వయంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ చేపడుతున్న బృహత్తర కార్యక్రమం. అదే విధంగా ఈ ర్యాలీలో మొత్తం 300 మంది పైగా రైతులు పాల్గొన్నారు.

## భక్తులకు సీతల పానీయాలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)
మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకొని గురువారం జరిగిన రథోత్సవ కార్యక్రమానికి వచ్చే భక్తులకు పొదిలి, కొనకనమిట్ల, మరిపూడి మండలాల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఓల్డ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన, సీతల పానీయాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో వచ్చిన భక్తులకు ఆహారం పలావ్, శీతల పానీయాలు మంచినీళ్లు, మజ్జిగ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ యూనియన్ అధ్యక్షులు రావూరి శ్రీకాంత్, వైస్ ప్రెసిడెంట్ రాయల్, కోశాధికారి అశోక్, బాల ప్రసాద్, కృష్ణాచారి, వి శీను, జి. శ్రీనివాసులు సిహెచ్ వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు , వై వెంకటేశ్వర్లు, శ్రీధర్, బంగారు వెంకటేశ్వర్లు, వెలుగు శీను, చలపతి, దేవా, విశ్వ, ప్రవీణ్, శివ, దర్శి శ్రీను,అజయ్, అభి, నరసింహ, లింగాల సురేషు, సిలోన్, సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# శివం శరణాలయంలో కాకుటపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27)
శివం శరణాలయం ఒంగోలులో కాకుటపల్లి రవికుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. అవరోధాలనే అవకాశాలుగా మలచుకొని, కష్టమే ఇంధనంగా లక్ష్యమే ధ్యేయంగా విజయమే ఊపిరిగా పశ్చిమ ప్రకాశం జిల్లా త్రిపురాంతకం గ్రామంలో పేద కౌలు రైతు బిడ్డగా జన్మించారు కాకుటపల్లి రవికుమార్. పల్లె నుండి ప్రస్థానాన్ని ప్రారంభించి జాతీయ స్థాయికి విజయ శిఖరంగా ఎదిగిన తీరు నేటి యువతకు కావాలి ఆదర్శం. పేదరికంలో బ్రతుకు తెరువుకి చిన్న చిన్న పార్ట్ టైం పనులు చేస్తూనే, బ్యాంకు పరీక్షలకు ఓ యజ్ఞంలా సన్నద్ధమై రాసిన మొదటి సారికే 3 బ్యాంకు ఉద్యోగాలను సాధించిన మన రవికుమార్ బ్రాంచ్ మేనేజర్‌గా కడగంచి గ్రామంలో ప్రజలతో మమేకమై అనతి కాలంలోనే 250 కోట్ల టర్నోవర్ చేసి బ్యాంకు చరిత్రలో సృష్టించారు ఓ చరిత్ర. ఉద్యోగ సంఘం నాయకునిగా, ఎవరికి ఏ కష్టం ఎదురైనా 'నేనున్నాను' అంటూ అండగా నిలిచారు. మీ కార్యదీక్షకు మెచ్చి 'ఆల్ ఇండియా బ్యాంక్స్ అసోసియేషన్'కి జాతీయ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా ఇంకా ఎన్నో పదవులు మీ కీర్తి కిరీటాలయ్యాయి. రవికుమార్ కి పంచ ప్రాణాలు..పిల్లలు నిత్యశ్రీ, దివ్యశ్రీ. అర్ధాంగి పియదేశిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సీనియర్ అసోసియేట్. రవికుమార్ విజయంలో కృషి,పట్టుదల, కార్యదీక్ష, నీతి, నిజాయితీ,నిబద్ధత ఉంది తప్ప! గాడ్ ఫాధర్లు లేరు. ఉన్నదల్లా ఉన్నత లక్ష్యం సాధించాలనే తపన. నేటి యువత రవికుమార్ జీవితం ఆదర్శంగా తీసుకోవాల్సి ఉంది. రవికుమార్ జన్మదిన వేడుకలు ఆనందాలకు ఆర్భాటాలకు వెళ్లకుండా పేదల మధ్యలో శివం వృద్ధాశ్రమంలో చేసుకుంటే వాళ్ల కళ్ళల్లో ఆనందం చూడాలని చిన్నప్పటి నుంచి సేవలు చేయటం అతనికి ఇష్టం. మానవ సేవే మాధవ సేవగా చేయాలని కే రవికుమార్ తపన అని ఒంగోలు నగర కమిటీ అధ్యక్షుడు మారేళ్ళ సుబ్బారావు అన్నారు. బ్యాంకు మేనేజర్లు ఏ సమస్య చెప్పిన ఏ టైం అయినా ఫోన్ ఎత్తి సమస్య పరిష్కరిస్తారు. అటువంటి మంచి వ్యక్తి పుట్టినరోజు శివం శరణాలయంలో రిమ్స్ హాస్పటల్ వద్ద రోగులకు అనాధలకు 400 మందికి అన్నదానం చేయటం నాకెంతో సంతోషాన్నిచ్చింది అని మారేళ్ళ సుబ్బారావు అన్నాడు. ఈ కార్యక్రమంలో గురు భరత్ ఆధ్వర్యంలో జరిగింది. శివం శరణాలయంలో కేక్ కట్ చేసి వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో రాతి క్రింద గురు భరత, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి, చెన్నారెడ్డి రామయ్య చౌదరి, జాలాది మోహన్, తదితరులు పాల్గొన్నారు.







# డాక్టర్ నూనె అంకమ్మరావు, డాక్టర్ శెట్లెం చంద్రమోహన్‌లకు నాగభైరవ సాహిత్య పురస్కారాలు ప్రదానం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27)
ప్రముఖ సాహితీవేత్త,జాతీయ కవి,కవిరత్న కీ.శే డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేరిట ప్రతి సంవత్సరం ఇచ్చే సాహిత్య ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ సభ గురువారం సాయంత్రం గుంటూరు జిల్లా బృందావన గార్డెన్స్ శ్రీవెంకటేశ్వరస్వామి వారి దేవాలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదిక మీద జరిగింది. ఈ కార్యక్రమాన్ని నాగభైరవ పురస్కార కమిటీ చైర్మన్ సరస్వతీపుత్ర,కళారత్న డా.భూసురపల్లి వెంకటేశ్వర్లు ,వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. ఈ సాహిత్య పురస్కార సభకు ప్రముఖ వైద్యులు,న్యాయవాది రచయిత డా.జక్కంపూడి సీతారామారావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ జగత్తులో తనదంటూ బలమైన ముద్ర వేసిన కవి,అసలు సిసలైన తెలుగు నుడి కారానికి, తెలుగు భాషకు చెరగని నిలువెత్తు సంతకం డా.నాగభైరవ అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న శాంతా కళాశాల అధినేత పెంట్యాల శ్రీమన్నారాయణ ప్రసంగిస్తూ నాగభైరవ కవిగా సామాజిక ప్రయోజనాన్ని ఆశిస్తూ, నేటి తరానికి ఉపయోగపడే సాహిత్య సృజన చేశారని చెప్పారు.ప్రముఖ సాహితీవేత్త డా.నాగభైరవ ఆదినారాయణ మాట్లాడుతూ అన్నయ్య నాగభైరవతో తనకు గల అనుబంధాన్ని ,అనుభవాలను తెలియజేశారు. సభలో ముందుగా దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు చిటిపోతు మస్తానయ్య జ్యోతి ప్రకాశనం చేశారు. మరో అతిథిగా పాల్గొన్న నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ పురస్కార గ్రహీత అంకమ్మరావు సాహిత్య ప్రస్థానం గురించి ,ప్రముఖ రచయిత మోదుగుల రవికృష్ణ శెట్లెం చంద్ర మోహన్ గురించి సంక్షిప్తంగా సభకు పరిచయం చేశారు. ప్రజా గాయకుడు నూకతోటి శరత్ బాబు తన అభ్యుదయ గేయాలతో సభను అలరించారు. అనంతరం నిర్వాహకులు మరియు అతిథులు అందరి చేతులు మీదుగా ప్రముఖ సాహితీవేత్త, నటులు, కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ జాతీయ అధ్యక్షుడు, ప్రకాశంజిల్లా రచయితల సమాఖ్య అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావును,రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ డా.శెట్లెంచంద్ర మోహన్‌లను నాగభైరవ సాహిత్య పురస్కారాలతో ఘనంగా సత్కరించి, నగదు బహుమతులు అందజేశారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

## కొనకనమిట్ల, పొదిలి పోలీస్ స్టేషన్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## నేర నియంత్రణ వ్యూహాలపై అధికారులకు పలు సూచనలు జారీ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)
పొదిలిలోని శ్రీ పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరరావు స్వామీ దేవాలయం వద్ద భద్రత, బందోబస్త్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ స్వయంగా పరిశీలించారు. కొనకనమిట్ల, పొదిలి పోలీస్ స్టేషన్‌లను గురువారం జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా స్టేషన్ పరిసరాలను, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, మహిళ సహాయక కేంద్రం, ఫిర్యాదుల స్వీకరణ విధానం, తదితర అంశాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతలు పరిరక్షణ, నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై, ఇతర ప్రాధాన్యత గల విష యాలపై ఆరా తీసి పలు సూచనలు చేసారు. స్టేషన్లో పెండింగ్ కేసులపై దృష్టి సారించి త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషన్‌కు ఫిర్యాదు చేయుటకు వచ్చే ఫిర్యాదులుదారులు పట్ల మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి యొక్క సమస్య తెలుసుకొని వెంటనే విచారణ చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఎస్పీ సూచించారు. నేరాలు నియంత్రణకు సి సి, డ్రోన్ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను తెలియచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని, వీలైనంత తక్కువ సమయంలో సి సి కెమెరాలను అమర్చుకునేలా చూడాలన్నారు. అలాగే పొదిలి పట్టణంలో నిర్మాణంలో ఉన్న పొదిలి పోలీస్ సర్కిల్ నూతన కార్యాలయ భవనాన్ని జిల్లా ఎస్పీ సందర్శించి, నిర్మాణ పనుల్లో నాణ్యతను పరిశీలించి పలు సూచనలు చేసారు. అనంతరం మహాశివరాత్రి మహోత్సవాల్లో భాగంగా పొదిలిలోని శ్రీ పార్వతీ దేవి సమేత నిర్మమహేశ్వర స్వామి దేవస్థానం నందు రథోత్సవం సందర్భంగా గురువారం జిల్లా ఎస్పీ ఆలయాన్ని దర్శించుకొని, ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, దర్శనానికి వెళ్లే ప్రవేశ, ఎగ్జిట్ క్యూలైన్లు, రథోత్సవం జరిగే మార్గాల వద్ద భద్రతా, బందోబస్తు పై అధికారులకు పలు సూచనలు తెలియజేశారు. దర్శనానికి భారీ సంఖ్యలో విచ్చేసే భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయాల వద్ద పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాట్లు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చర్యలు చేపట్టాలన్నారు. పోలీస్ సిబ్బంది అందరూ విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని, వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రతి ఒక్కరు ఎవరికి నియమించిన స్థానంలో ఉంటూ భక్తులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి రథోత్సవం జరిగే సమయంలో ఎలాంటి తోపులాట్లు, అవాంతరాలు జరగకుండా రథోత్సవం వేడుక విజయవంతంగా ముగిసేలా సమన్వయం, సమయస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచించారు. రథోత్సవం జరిగే ప్రాంతంలో సిసి, డ్రోన్ కెమెరాల నిఘా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా ఎస్పీ వెంట అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె నాగేశ్వరరావు, దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, పొదిలి సిఐ వెంకటేశ్వర్లు, పొదిలి ఎస్ఐ వి వేమన, తర్లుపాడు ఎస్ఐ బ్రహ్మానాయుడు, సిబ్బంది ఉన్నారు.


















# రైతాంగం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రపూరిత దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టండి

**రైతులు పండించిన పంటలకు**
**డాక్టర్ స్వామినాథ సిఫార్సులు మేరా మద్దతు ధరకు చట్ట బద్దత కల్పించాలి**
**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ**
**మార్చి 5న అన్ని జిల్లా కేంద్రాలలో ధర్నా**
**మార్చి 10న గుంటూరులో రాష్ట్రస్థాయి ధర్నా**
**జయప్రదం చేయాలంటూ సంయుక్త కిసాన్ మోర్చా నాయకుల పిలుపు**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27)

దేశంలో రైతాంగ ఉద్యమాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కుట్రపూరిత దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతూ మార్చి 5వ తేదీన జిల్లా కేంద్రాలలో, మార్చి 10న గుంటూరులో నిర్వహించే రాష్ట్రస్థాయి ధర్నాలను జయ ప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవన్‌లో సంయుక్త కిసాన్ మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చా ఆధ్వర్యంలో సమావేశం గురువారం నిర్వహించారు. సమావేశానికి అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కే హనుమంతరావు అధ్య క్షత వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ దేశంలోని జాతీయ స్థాయిలో సంయుక్త కిసాన్ మోర్చా ఐక్యత తీయటమే లక్ష్యంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందులో భాగంగా అనేక కథనాలను ప్రచారం చేస్తూ గిట్టుబాటు ధరలపై ఒప్పందం కుదురుతున్నట్లు పొట్ల పూజితమైన దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. దుష్ప్రచారాన్ని రైతాంగమంతా ఐక్యతతో తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు మేరా (సమగ్ర పంటల ఉత్పత్తి ఖర్చుకి 50 శాతం అదనంగా కలిపి) మద్దతు ధరను చట్టబద్ధత చేసేంతవరకు పోరాటం ఆగదని పేర్కొన్నారు. ప్రభుత్వాలు చేస్తున్న ప్రచారాన్ని నమ్మవద్దని తెలిపారు. సమావేశానికి అధ్యక్షత వహించిన కె హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైట్ బర్లీ, బ్లాక్ బర్లీ పొగాకు దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందన్నారు. పెట్టుబడులు మాత్రం విపరీతంగా పెరిగా యన్నారు. వ్యాపారులు క్వింటాకు గత ఏడాది కన్నా రూ.4 నుండి 5వేలు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ధరల స్థిరీకరణ నిధిని రూ.3 నుండి 4 వేల కోట్లు ఏర్పాటుచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ సహజంగా దొరికే నీటిని చంద్రబాబు నాయుడు సరుకుగా చూస్తూ వ్యవసాయానికి నీటిని అమ్మేందుకు చూడటం దుర్మార్గమైన చర్య అన్నారు. రాష్ట్రంలో మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాకు రూ. 20 వేలు మద్దతు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరారెడ్డి మాట్లాడుతూ జామాయిల్, సుబాబుల్ కర్రను పెరిగిన ధరలకు అనుగుణంగా కాకుండా, ఐటిసి కూటమి మాటున క్వింటాకు రూ. 1000 నుండి 1500 వరకు వ్యాపారులు తగ్గించి కొనుగోలు చేయటం దుర్మార్గమైన చర్య అన్నారు. తగ్గిన జామాయిల్ సుబాబుల్ కర్ర ధరలకు నిరసనగా మార్చి 3వ తేదీన ఖమ్మం జిల్లాలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నారని, అందుకు అనుకూలంగా ప్రకాశం, కృష్ణ, గుంటూరు జిల్లాలలో కూడా కర్ర రైతులు ఆందోళనలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రకాశం జిల్లాలో సాగు చేసిన తేజ రకం మిర్చి ధర క్వింటాకు రూ. 13 నుండి 14 వేల వరకు గుంటూరు మిర్చి యార్డులో ధర పలుకుతుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మిర్చికి రూ.11,781 మద్దతు ధర ప్రకటించటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వాల ప్రకటన మిర్చి రైతులు మరింత అప్పులు ఊబిలో ముంచేలా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ఎస్ సాయి మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 2000 కోట్లు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. విప్లవ రైతు సంఘం జిల్లా కన్వీనర్ భీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఒంగోలు డైరీని ప్రభుత్వమే నడపాలని డిమాండ్ చేశారు. అమూల్ నుండి ఒంగోలు డైరీ ఆస్తులను సంరక్షించాలన్నారు. పాలకు ప్రోత్సాహం కింద లీటరుకు రూ.6 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జుజ్జురి జయంతి బాబు మాట్లాడుతూ కంది, శనగ, మినుము వంటి అపరాల పంటలు దిగుబడులు గణనీయంగా తగ్గాయి అన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం విదేశాల నుండి సరుకులు దిగుమతి చేసుకునేందుకు వచ్చే ఏడాదికి కూడా ఒప్పందం చేసుకోవడం దేశీయ రైతాంగాన్ని నిలువునా ముంచేందుకేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024లో వరి కి 75 కేజీల టిక్కీ ధర రూ. 2,200 పలికితే ఈ ఏడాది రూ. 1400 కు పడిపోయిందన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతులకు మద్దతు ధర దక్కేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అఖిలభారత రైతు కూలీ సంఘం నాయకులు సిహెచ్ సాగర్, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసిన ఎరిక్షన్ బాబు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 27)

యర్రగొండపాలెం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ పర్యటనకు వచ్చిన జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాని కలిసి నియోజకవర్గంలోని పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇన్-చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు. ఈ సందర్భంగా ముఖ్యంగా జగనన్న కాలనీలలో బినామీ ప్లాట్ల రద్దు, పట్టణంలోని ఉర్దూ స్కూల్‌ను హైస్కూల్ గా అప్ గ్రేడ్ చేయడం, గ్రామాలలో నీటి సమస్యలు వంటివి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లారు. కలెక్టర్ తమీమ్ అన్సారియా సమస్యలపై సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో మంచినీటి ఇబ్బందులు లేకుండా చూడాలి





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27)

ఒంగోలు నగరం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ 2ను ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత సందర్శించారు. ఈ క్రమంలో మేయర్ ఫిల్టర్ బెడ్ నందు నీటిని శుద్ధి చేసే విధానం, పంపింగ్ మోటార్స్ పనితీరును అక్కడ అధికారులుని అడిగి తెలుసుకున్నారు. వేసవి దృష్ట్యా ఒంగోలు నగర్ ప్రజలకు మంచి నీరు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను సూచనలు ఇచ్చారు.

## స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎన్‌జిఓల పాత్ర కీలకం

**మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్**



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 27)

ప్రపంచ ఎన్‌జిఓ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పట్టణంలోని వైష్ణవి డిగ్రీ మహిళా కళాశాల నందు ప్రపంచ ఎన్‌జిఓ (ప్రభుత్వేతర సంస్థ) దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన న్యాయవాది,కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ ఎన్‌జిఓలు (ప్రభుత్వేతర సంస్థలు) దేశ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని అన్నారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రపంచవ్యాప్తంగా జరిగే సామాజిక మార్పులలో అవి ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. కరోనా, తుఫాన్ వంటి విపత్తుకాలంలో స్వచ్ఛంద సంస్థల సేవలు మరువలేనివని వారి సేవలను అభినందించారు.ప్రపంచవ్యాప్తంగా సామాజిక మార్పును సాధించడంలో, సమాజాలను మెరుగుపరచడంలో ఎన్జిఓల కీలక పాత్రను గుర్తించడానికి ప్రపంచ ఎన్జిఓల దినోత్సవాన్ని జరుపుకుంటారని తెలిపారు. నేటి యువత రేపటి నాయకులు మాత్రమే కాదని వారు నేటి మార్పుకు స్వచ్ఛందంగా నాంది పలకాలని అన్నారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలను తగ్గించడానికి , పర్యావరణాన్ని పరిరక్షించడానికి నేడు ప్రభుత్వాలు తీసుకునే చర్యలపైనే తమ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని యువత అర్థం చేసుకొని సామజిక సేవలో యువత ముందుకు రావాలని కోరారు. ఆరోగ్యం, విద్య, ప్రకృతి వ్యవసాయం, పర్యావరణం, సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన పై లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్న ఎన్ జి ఓ ల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ఆధ్యాపక బృందం, విద్యార్థినులు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## గౌరవ డాక్టరేట్ పొందిన పాస్టర్స్‌కి సన్మానం చేసిన సంఘ పెద్దలు, సంఘస్తులు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 27)

మండల కేంద్రమైన ఉలవపాడులో గౌరవ డాక్టరేట్ పొందిన ముగ్గురు స్థానిక పాస్టర్స్‌కి భారత్ బాప్టిస్ట్ చర్చ్‌లో సంఘ కాపరి రెవ డాక్టర్ గిరి రమేష్, పాస్టర్ రెవ డాక్టర్ పాలపర్తి రమేంద్రబాబు,రెవ డాక్టర్ఏ, కాలేబు పాస్టర్‌కి ఫిబ్రవరి 3వ తారీఖున, ఏ బి ఎఫ్ ఎమ్ ఎస్ మిషన్ వారు డాక్టరేట్ ఇచ్చిన శుభసందర్భంగా గురువారం స్థానిక భారత్ బాప్టిస్ట్ చర్చ్ నందు, సంఘ పెద్దలు మరియు సంఘస్తులు ఈ ముగ్గురు పాస్టర్స్ కి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పాస్టర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు. అలాగే స్థానిక సంఘస్తులు డాక్టరేట్ అందుకున్న ముగ్గురు పాస్టర్స్‌ని శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పున్నేపల్లి శ్రీనివాసులు, రాపూరి జాలరావు, రాయపాటి భాస్కరరావు, మరికొందరు పాల్గొన్నారు.

## పిల్లలకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ ఉచితంగా అందజేసిన సత్యం, శేఖర్ బాబు

(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట, ఫిబ్రవరి 27)

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం నాయుడుపేట నందు పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, స్టేషనరీ ఉచితంగా విన్నమాలకు చెందిన ఆమవరపు సత్యం, బందిలి శేఖర్ బాబు చొరవతో పంపిణీ చేశారు. ఈ వితరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి, చిత్తూరు జిల్లాల సమన్వయకర్త ఎం ఎస్తేర్ గీత పాల్గొన్నారు. డిసిఓ మాట్లాడుతూ పిల్లల కోసం సత్యం చేపట్టిన మంచి కార్యక్రమానికి పిల్లల కోసం చేసిన కార్యక్రమాన్ని బట్టి సత్యంని కొనియాడారు. అదే విధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులాల్లో పదో తరగతి, ఇంటర్మీడియట్ 100% ఫలితాల లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని అన్నారు. ప్రతి విద్యార్థి మీద ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా విద్యార్థులతో ఇంటరాక్షన్ మరియు ఉపాధ్యాయులతో ఇంటరాక్షన్ , రికార్డుల పరిశీలన, మరుగుదొడ్ల పరిశీలన, మెస్ సంబంధిత రికార్డులు, ఉపాధ్యాయుల రికార్డులు, అన్ని రికార్డులు, అన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతి విద్యార్థికి విద్య వైద్యం అందుబాటులో ఉండే విధంగా కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ముందుకు వెళ్లే విధంగా గవర్నమెంట్ వారు గురుకులాల మీద ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని అవి అమలయ్యేలాగా మేము కృషి చేస్తున్నామని చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించే విషయంలో ఎక్కడ కూడా రాజీ పడేది లేదని సమన్వయకర్త ఎస్తేర్ గీతా తెలిపారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో ఏకాగ్రతతో చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని, అలాగే విద్యార్థులకు స్టేషనరీ బహూకరించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ దాదా పీర్, వైస్ ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, మోహన్ రాజు, రాజశేఖర్, జే.వెంకట రమణయ్య, బందిల.శేఖర్ బాబు, వెంకట కృష్ణయ్య, పి.ఈ.టి భాస్కర్, పి.డి కాటయ్య, సతీష్ కుమార్, స్టేట్ హెల్త్ సూపర్వైజర్ సుధాకర్ , విద్యార్థులు పాల్గొన్నారు.





## పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు సకాలంలో అందించాలి



**ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములు గుర్తించాలి**
**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27)



గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు ఇబ్బందులు లేకుండా ప్రజలకు సకాలంలో అందించాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో కొండపి నియోజకవర్గ 6 మండలాల తహసీల్దార్లు, ఒంగోలు, కనిగిరి ఆర్డీవోలు, హౌసింగ్ పీడీతో మంత్రి టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఇచ్చే ఇళ్ల స్థలాల కోసం అనువైన ప్రభుత్వ భూములను గుర్తించాలన్నారు. భూరీ సర్వే పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించే అంశంలో రైతులు, కలెక్టర్ తో సంప్రదించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా కేటాయింపులు జరపాలని సూచించారు. గృహ రుణాలకు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్, కుల ధ్రువీకరణ పత్రాలు పత్రాలు సకాలంలో అందజేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. అనంతరం గ్రామ సచివాలయ యానిమల్ హస్బండ్రీ అసోసియేషన్ రాష్ట్ర ప్రతినిధులు మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు అటెండెన్స్ ఆప్షన్ లో అధర్ ఆప్షన్ ని పునరుద్ధరించరాలని మంత్రిని కోరారు. దీనికి మంత్రి సానుకూలంగా స్పందించారు.

## శ్రీశైలం దేవస్థానం వారికి పొన్నూరు కృతజ్ఞతలు





(షణ్ముఖ వెలుగు, శ్రీశైలం, ఫిబ్రవరి 27)

దేశంలోని శైవక్షేత్రాల్లో ఎక్కడా జరగని విధంగా భూకైలాసం అయిన శ్రీశైల పుణ్యక్షేత్రం మాత్రమే పాగాలంకరణ కార్యక్రమం జరుగుతుందని ప్రకాశం జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు, ఆధ్యాత్మిక ఉపన్యాసకులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు అన్నారు. శ్రీశైలంలో మహాశివరాత్రి సందర్భంగా అర్ధరాత్రి జరిగే పాగాలంకరణ మహోత్సవంలో ఆయన వ్యాఖ్యాతగా పాల్గొని శివతత్వం, శివరాధన వల్ల కలిగే ఫలితాలు, శ్రీశైల మహత్యం గురించి వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తనతోపాటు ప్రముఖ వ్యాఖ్యతలు మహంతయ్య, హయగ్రీవాచార్యులు, గొగ్గి బలరామాచార్యులు పాల్గొని లింగోద్భవం, శివపార్వతుల కల్యాణం, నాలుగు యుగాలలో శివారాధన తదితర అంశాలపై వ్యాఖానం చేశారు. శివరాత్రి మహోత్సవాల స్పెషల్ అధికారి చంద్రశేఖర ఆజాద్ అనుసంధానంలో జరిగిన ఈ కార్యక్రమంలో బుట్టే పంచాంగ రచయిత బుట్టే వీరభద్ర దైవ్ఞ, శ్రీశైలం ట్రస్టుబోర్డు మాజీ మెంబరు మఠం విరూపాక్షయ్య పాల్గొని మాట్లాడారు. శ్రీశైల దేవస్థానం ఇ.ఒ ఎం.శ్రీనివాసరావు, శ్రీశైలప్రభ ఎడిటర్ అనిల్‌కుమార్, ప్రజాసంబంధాల అధికారి టి.శ్రీనివాసరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. కార్యక్రమ వ్యాఖ్యాతగా బ్రహ్మాచార్యులు వ్యవహరించారు. తనకు వ్యాఖ్యాతగా అవకాశం కల్పించిన శ్రీశైలం దేవస్థానం వారికి పొన్నూరు వేంకట శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## పొదిలిలో మంచినీటి సరఫరా ప్రాంతాలు ఏర్పాటు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27)



మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పొదిలి నగర పంచాయతీ అధర్వంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా రధోత్సవం నిర్వహిస్తున్నందున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు మంచినీటి సరఫరా 3 ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమన్ని జిల్లా ముస్లిం మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్ ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ నాయక్, ఆర్ ఐ ఆశిష్, టీడీపీ నాయకులు ఎస్‌డీ ఖాదర్, నగర పంచాయతీ సిబ్బంది జిలాని, జమీర్, యు కొండలు, నారాయణ, అల్లహాభాకాష్, తదితరులు పాల్గొన్నారు.





## రైతు విశిష్ట గుర్తింపు నంబర్ నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసిన ఏఓ వెంకటేష్






(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, ఫిబ్రవరి 27) ధర్మవరం, పన్నూరు రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతులకు 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు నెంబరు నమోదు కార్యక్రమంను సత్వరమే పూర్తి చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులకు మండల వ్యవసాయ అధికారి వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు భవిష్యత్తు అవసరాల మేరకు 11 అంకెల రైతు విశిష్ట గుర్తింపు నెంబరు కలిగి ఉంటే భవిష్యత్తులో వచ్చే రాయితీలు, పథకాలు రైతులకు సక్రమంగా అందుతాయని రైతులకు తెలిపారు. అనంతరం రైతు విశిష్ట గుర్తింపు నెంబరు నమోదు కార్యక్రమాన్ని తనిఖీ చేసి పిఎం కిసాన్ పథకం లబ్ధిదారులను మొదటగా 11 అంకెల ఈ రైతు విశిష్ట గుర్తింపు నెంబర్ కోసం నమోదు చేయాలని గ్రామ వ్యవసాయ సహాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ వ్యవసాయ సహాయకులు స్టీఫెన్, పన్నూరు గ్రామ వ్యవసాయ సహాయకులు రవిచంద్రారెడ్డి, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఆటవిక పాలన సాగిస్తున్న కూటమి ప్రభుత్వం సినీ నటుడు పోసాని కృష్ణ మురళి

### అక్రమ అరెస్టును ఖండించిన జూపూడి ప్రభాకర్‌రావు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 27) రాష్ట్రంలో ప్రజాస్వామ్య హక్కులు హరించిపోతున్నాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి ప్రభాకరరావు ఆరోపించారు. సినీ నటుడు పోసాని మురళిని అక్రమంగా కూటమి ప్రభుత్వం అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని మండిపడ్డారు. ఒంగోలులోని వైసిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతులను కూటమి ప్రభుత్వం నొక్కుతుందని విమర్శించారు. ఇది కూటమి ప్రభుత్వ కక్ష తీర్చుకునే పనిలో భాగమేనన్నారు. అనారోగ్యంతో వున్న పోసాని కృష్ణమురళి కృష్ణను అరెస్టు చేయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పోసాని కృష్ణమురళి అరెస్టులో పోలీసులు అత్యుత్సాహం చూపిస్తున్నారని అన్నారు. పోసాని కృష్ణమురళి అక్రమ అరెస్టును వైసిపి తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వైసిపి కార్యకర్తలు దేనికి భయపడరని అన్న జూపూడి, రేపు అనేది కూటమి ప్రభుత్వం గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. గతంలో ఏ పార్టీకి రాని వ్యతిరేకత కూటమి ప్రభుత్వంపై మూడు నెలలలో వ్యవధిలోనే వచ్చినదని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అరాచకాలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని తెలిపారు. పోసాని కృష్ణమురళి కుటుంబానికి భద్రత కల్పించి ఆయనను తక్షణమే కోర్టులో ప్రవేశ పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సెల్ అధ్యక్షులు బొట్ల సుబ్బారావు, కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్, పిగిలి శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, రాము, బడుగు ఇందిరా, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు వినియోగించుకోవాలి జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముగ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 27) మెరుగైన జీవనోపాధి కోసం ఉపాధి హామీ పనులను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. గురువారం ఆమె మార్కాపురం సబ్ కలెక్టర్ శ్రీ. వెంకట్ సహదిత్ త్రివినాగ్‌తో కలిసి పెద్దారవీడు మండలం బద్వీడ్ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రగల్లపాడు హ్యాబిటేషన్‌ను సందర్శించారు. స్థానికంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన ఫారం పాండ్ తవ్వకం పనులను ఆమె పరిశీలించారు. కూలీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. తమకు రోజుకు 260 నుంచి 280 రూపాయల వరకు కూలీ వస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం సమయంలో స్థానికంగా మిరప తోటల్లో పనులకు వెళుతున్నామని, సాయంత్రం వేళ ఉపాధి హామీ పనులు చేసుకుంటున్నట్లు కలెక్టరుకు వివరించారు. ఈ విధంగా వస్తున్న డబ్బులతో తమ కుటుంబాన్ని పోషించుకొంటున్నామని చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ స్థానికంగా చేపడుతున్న ఉపాధి హామీ పనులను మెరుగైన జీవనోపాధి కోసం వినియోగించుకోవాలని సూచించారు. తమ గ్రామంలో ప్రాథమిక పాఠశాల మాత్రమే ఉన్నదని, హైస్కూలు కావాలని, గ్రామంలో మురుగు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ జోసెఫ్ కుమార్, ఇతర అధికారులు ఉన్నారు.





## తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 27)
తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్‌తో కలిసి ఆమె దోర్నాల మండలంలో పర్యటించారు. చిన్న దోర్నాల గ్రామంలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని పంపిణీ చేస్తున్న తీరును పరిశీలించారు. స్థానికంగా ఉన్న మంచినీటి పథకాలు ఎండిపోయాయని, ఈ గ్రామంలో 2వేల మంది జనాభా ఉన్నారని, 4 ఏజెన్సీల ద్వారా మొత్తం 20 మంచి నీటి ట్యాంకులను రవాణా చేస్తున్నామని అధికారులు ఈ సందర్భంగా కలెక్టరుకు చెప్పారు. స్థానికంగా ఉన్న జాతీయ రహదారి విస్తరణ పనుల వలన మంచినీటి పైపులు వేయటంలో జాప్యం జరుగుతున్నదని, ఆ పైపులైను త్వరగా వేస్తే సాగర్ నీటిని ఈ గ్రామానికి తీసుకురావచ్చని అధికారులు తెలిపారు. ఇప్పటికే గ్రామంలో ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్ ఉన్నట్లు చెప్పారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ పైపులైను పనులు త్వరగా పూర్తిచేసేలా జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులతో సమావేశం ఏర్పాటు చేస్తానని ప్రకటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డబ్ల్యూఎస్ ఎస్.ఈ. బాల శంకరరావు, మండల స్థాయి అధికారులు ఉన్నారు. దీనికి ముందుగా చిన్న గుడిపాడు, దోర్నాలలో జరుగుతున్న రీసర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు.



## అంగరంగ వైభవంగా శ్రీ నగరేశ్వర స్వామి శాంతి కల్యాణం

### చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో వైభవంగా జ్యోతి లింగార్చన, లింగోద్భవ పూజలు

### నేత్ర శోభితంగా హరిహర క్షేత్రం

### దేవ దేవుని కళ్యాణంలో పాల్గొని స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించిన శిద్దా సుధాకర్, శిద్దా బాలాజీ దంపతులు





(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, ఫిబ్రవరి 27)
మాజీమంత్రి శిద్దా కుటుంబ సభ్యులు ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. సాయంత్రం శ్రీ హరిహర క్షేత్రంలో ఆలయ అర్చకులు శ్రీ హరికృష్ణ శర్మ ఆధ్వర్యంలో జరిగిన గణపతి పూజ, మండపారాధన, శతరుద్రీయ (121) రుద్రములతో సుగంధ ద్రవ్య, పంచామృత, ఫల, రస, అభిషేకములు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. రాత్రి జ్యోతిర్లింగార్చన, లింగోద్భవ కాలంలో మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, మహా రుద్రాభిషేకాలు వేద పండితులు వైభవంగా నిర్వహించారు. అనంతరం మంగళహారతి, మంత్ర పుష్పము, అత్యంత భక్తిశ్రద్ధలతో వేద పండితులు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో జ్యోతి లింగార్చన వేద మంత్రాల ఘోషతో,శివ నామ స్మరణతో తో చీమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా సుధీర్ దంపతులు కుటుంబ సభ్యులతో కలసి జ్యోతి లింగార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జ్యోతి లింగార్చన కార్యక్రమంలో పాల్గొనడానికి భక్తులు పోటీలు పడ్డారు. దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. శిద్దా పాండురంగరావు దంపతులు, శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు,జ్యోతి లింగార్చనలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**అంగరంగ వైభవంగా శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారి కల్యాణం :** మహా శివరాత్రి సందర్భంగా చీమకుర్తి శ్రీ హరిహర క్షత్రంలో శ్రీ పార్వతి సమేత శ్రీ నగరేశ్వర స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. శిద్దా సుధాకర్ దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు స్వామి వారికి పట్టువస్త్రాలు, ముత్యాలు సమర్పించారు. శిద్దా పెద్ద బాబు దంపతులు, శిద్దా బాలాజీ దంపతులు, శిద్దా వెంకటేశ్వర్లు, చీమకుర్తికి చెందిన పలువురు దంపతులు స్వామి వారి కల్యాణంలో ఉభయదాతలగా వ్యవహరించారు. ఉభయగోదావరి గోదావరీ జిల్లాకు చెందిన వేద పండితులు ప్రవీణ్ శర్మ బృందం శాస్త్రోక్తంగా కల్యాణ క్రతువు నిర్వహించారు శ్రీ పార్వతి సమేత నగరేశ్వర స్వామి వారి కల్యాణం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు కల్యాణ వేదికను విశేష పూలతో అలంకరించారు. స్వామి వారి కల్యాణం కన్నుల పండువగా సాగింది.వేద మంత్రాల,మంగళ వాయిద్యాలతో కళ్యాణ సంబరాలు అంబరాన్ని తాకింది. ఆది దేవుని కల్యాణం తిలకించడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు.కల్యాణం అనంతరం స్వామి వారికి ఊంజల్ సేవ,ఏకాంత సేవ నిర్వహించారు. శ్రీ నగరేశ్వర స్వామి ఆలయ అర్చకులు శ్రీ హరికృష్ణ శర్మ బృందం భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి వెంకట కుమరా చార్యులు, శ్రీనివాసా చార్యులు స్వామి వారి కల్యాణం ఏర్పాటు నిర్వహించారు. శ్రీ శిద్దా వెంకటేశ్వర్లు, శ్రీమతి వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారం అందచేసారు.




## గునుపూడి సోదరుల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 27) గునుపూడి వరలక్ష్మమ్మ, సుబ్బారావు ఛారిటబుల్ ట్రస్టు, గునుపూడి లక్ష్మీ తారాయమ్మ, చెంచయ్య ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి ఏడాది శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించే రథోత్సవం రోజున భక్తులకు అన్నదానం కార్యక్రమం గురువారం ఒంగోలు రోడ్డులోని గునుపూడి రైస్ మిల్లులో భారీగా అన్నదానం కార్యక్రమం చేపట్టారు. గత 33 సంవత్సరాలుగా ఈ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. గురువారం ఈ కార్యక్రమాన్ని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, శిశుమందిర్ అధ్యక్షులు గునుపూడి మధుసూదన్‌రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గునుపూడి చెంచు సుబ్బారావు (జిసి)లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రథోత్సవానికి వచ్చిన ప్రతి భక్తుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. తమ ఆతిథ్యం స్వీకరించిన భక్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్నాను సన్మానించిన పలువురు వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 27)
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు , ప్రకాశం జిల్లా వైఎస్ ఆర్సీపీ అధ్యక్షుడు బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మార్కాపురం నియోజక వర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబుని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేశారు జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు వెన్నా శివ క్రిష్ణారెడ్డి, జిల్లా మండల నాయకులు సేనారెడ్డి, ఐటీ విభాగం అధ్యక్షుడు దొండేటి నాగేశ్వర రెడ్డిలు. అనంతరం మార్కాపురం నియోజకవర్గం జిల్లా అనుబంధ కమిటీల గురించి చర్చించారు. అన్నా రాంబాబు సానుకూలంగా స్పందించి వీలైనంత తొందరగా నియామకాలు పూర్తి చేస్తామన్నారు.

## శివనామ స్మరణతో మారుమోగిన కల్లూరు ఆలయాల్లో పోటెత్తిన జనం

### భక్తిశ్రద్ధలతో పూజలు



(షణ్ముఖ వెలుగు, దొరవారిసత్రం, ఫిబ్రవరి 27)
తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండలం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయంకు భక్తులు పోటెత్తారు. భక్తిశ్రద్ధలతో శివుని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు సేకరించారు. ఉదయం నుండే శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయంకు భక్తులతో కళకళలాడాయి. మండలంలో ప్రసిద్ధిగాంచిన కల్లూరు గ్రామంలో వెలసి ఉన్న శివాలయంకు సమేత శ్రీ కోటేశ్వరరా ఆలయం నందు శివరాత్రి మహోత్సవాలు అంగరంగ వైభవంగా కనులు పండుగ నిర్వహించారు. గ్రామంలో గల శివాలయం నందు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా వందల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అదే విధంగా వివిధ శివరాత్రి పర్వదినం సందర్భంగా గురువారం స్వామి వారికి ఉదయం పాలాభిషేకం పంచామృతాభిషేకం సహస్ర బిల్వార్చన శతురత, రుద్రాభిషేకం, కుంకుమార్చన, ఆలయ అనంతరం రాత్రి 8 గంటలకు శివాలయం దగ్గర వివిధ సన్యావేషాలు, కళ్యాణం జరిగింది. కోలాటం కాలక్షేపం నిర్వహించారు. అనంతరం భక్తులు వందల సంఖ్యలో స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించి జ్యోతి ప్రజ్వలన చేసి అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మాజీ జెడ్‌పిటిసి, యమ్‌పిపి ఇట్టగుంట వెంకట్రత్నయ్య, ఎంపీటీసీ పిల్లి రేవతి, గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## దోబీ ప్రసాద్‌ను పరామర్శించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, ఫిబ్రవరి 27)
నెల్లూరు మూడో డివిజన్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో లాండ్రి బండి, బట్టలు అగ్నికి ఆహుతై ఆస్తి నష్టం సంభవించిన వైసీపీ కార్యకర్త దోబి ప్రసాద్ నివాసానికి వైసీపీ సిటీ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి వెళ్లి ప్రసాద్‌ను పరామర్శించారు. అనంతరం భరోసానిచ్చి ధైర్యం చెప్పారు. అగ్ని ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకుని చంద్రశేఖర్‌రెడ్డి స్థానిక సీఐకి ఫోన్ చేసి 3వ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్, ప్రశాంతి నగర్ ప్రాంతాలలో రాత్రిళ్లు తాగుబోతులు చేస్తున్న గొడవలను ఆయన దృష్టికి తెచ్చారు. ఆ ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేసి ఆకతాయిల చర్యలను కట్టడి చేయాలని కోరారు. అలాగే లాండ్రీ బండిని దహనం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని సిఐను కోరారు. ఈ రెండు అంశాలకి సంబంధించి సిఐ స్పందిస్తూ గస్తీ ముమ్మరం చేయాడంతో పాటు, అగ్ని ప్రమాదానికి కారణమైన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. కార్యకర్త ప్రసాద్‌కు జీవనాధారం అయిన లాండ్రీ బండిని కోల్పోయినందున కొత్త బండిని అందిస్తానని చంద్రశేఖర్ రెడ్డి ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. అధైర్యపడవద్దని వైసీపీ అండగా ఉంటుందని పర్వత రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి కార్యకర్త ప్రసాద్‌కు తెలిపారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com